'పురం' అభివృద్ధికి బాలకృష్ణ చేసింది శూన్యం


ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మ

- వైఎస్సార్‌సీపీకే పట్టంకడితేనే సంక్షేమాభివృద్ధి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మ

హిందూపురం: వివక్ష లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో 34, 35, 36, 37, 38వ వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి ఆదరించాలని కోరారు. మనకు మేలు చేసే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగుతాయని అన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న లక్ష్యమని, పేద వర్గాలు బాగుపడాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోని ప్రకటించి 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు.

అందుబాటులో ఉండే వారికి ఓటు వేయండి

హిందూపురం నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా టీడీపీ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. హిందూపురం ఎమ్మెల్యేగా బాలకృష్ణ రెండుసార్లు గెలిచినా ఏమీ చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. బాలకృష్ణ ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజలకు ఏ మాత్రం అందుబాటులో లేరన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సినిమాలకే పరిమితమయ్యారని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలిచిన బాలకృష్ణకు.. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. నిత్యం ప్రజల్లో అందుబాటులో ఉండి సేవ చేస్తామని, తమను ఆదరించాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, నాగజ్యోతి, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం


బేగార్లపల్లిలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప


టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

- ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ధీమా

మడకశిర: వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్ జగన్ ఆశీర్వదించాలని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పార్టీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎం అయితేనే ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. లేకపోతే సంక్షేమ పథకాలకు దూరం కావాల్సి వస్తుందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారం కోసం తప్పుడు హామీలు ఇస్తున్నారని, ఓటుతో ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు కూడా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, కౌన్సిలర్ సిద్దప్ప, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు అంజన్‌కుమార్ యాదవ్, అన్సర్, అక్రమ్, నాగేంద్ర, దాసన్న, మేఘన రమేష్, శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, తిమ్మక్క, సిద్ధప్ప, కోఆప్షన్ సభ్యులు క్రిష్ణమూర్తి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

గుడిబండ: మండల పరిధిలోని బైరేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గోవిందరాజు, గంగరాజు, హనుమంతరాయుడు తదితరులు మంగళవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలు, పరిపాలన నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు నాయకులు తిప్పేస్వామి, హనుమంతు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైద్యులను నియమించాలని నిరసన


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పావగడ: స్థానిక తాలూకా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తగినంత మంది వైద్యులను నియమించాలని రాజ్య రైతు సంఘం అధ్యక్షుడు పూజారప్ప డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే మంగళవారం రాజ్య రైతు సంఘం నాయకులు తాలూకా కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.

వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయానికి పాదయాత్ర


ఇరుముడితో పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

పావగడ: తాలూకాలోని నీలమ్మనహళ్లికి చెందిన 30 మంది మాలధారులు, మరో 30 మంది భక్తులు బనగానపల్లిలో వెలసిన పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ దర్శనానికి మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. ఇక్కడి నుంచి సుమారు 350 కి.మీ దూరంలో ఆ ఆలయం ఉంది. వర్షాలు సక్రమంగా కురిసి పంటలు పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పాదయాత్రగా వెళ్తున్నట్లు గంగాధర స్వామి తదితరులు తెలిపారు.

కొల్హాపురి మహాలక్ష్మికి పూజలు


అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి సుప్రభాత సేవలు మొదలుకుని అభిషేకం, అంకురార్పణ, కుంకుమార్చన, తులసీపూజ చేశారు. అమ్మవారి మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహానికి వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో అలంకరణ చేసి మహా మంగళారతి ఇచ్చారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రాజవంశీకుడు రంగప్పరాజు (దొర), ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గెలుపునకు కృషి చేయండి

రొళ్ల: మండల పరిధిలోని జీబీ హళ్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నగేష్ ఆధ్వర్యంలో మంగళవారం కొల్హాపురి మహాలక్ష్మీదేవికి జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించి విందు భోజనం ఏర్పాటు చేశారు. హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పకు పూలమాల వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. తర్వాత బోయ కులస్తులతో ఈరలక్కప్ప ఎన్నికల గెలుపుపై సమీక్షించారు. బోయ కులస్తులకు పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి

మడకశిరరూరల్: చంద్రబాబు చేస్తున్న కుట్రా రాజకీయలు నచ్చక ఆ పార్టీకి చెందిన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. మండలంలోని జమ్మానిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరి టీడీపీకి షాక్ ఇచ్చారు. శాంతమ్మ, గంగమ్మ, అంజినమ్మ, అనిల్ కుమార్, తిప్పేస్వామి, నరసింహమూర్తి, ఆటో గంగాధర్, నాగప్ప, గణమన్న, పిల్లల నాగరాజు, సోమశేఖర్, నాగరాజు, జనసేన నుంచి నవీన్ వారి అనుచరులకు వైసీ గోవర్ధన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మల గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఆదిలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌ఎం కృష్ణప్ప, జమ్మానిపల్లి మూర్తి, తిమ్మారెడ్డి, బుడ్డప్ప, చిరంజీవి, నర్సేగౌడ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్


ఓటేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు


మాట్లాడుతున్న జేసీ అభిషేక్‌కుమార్

హిందూపురం అర్బన్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు , అత్యవసర సేవల్లో పనిచేసే 33 శాఖల ఉద్యోగులు మంగళవారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు హైస్కూల్‌లో ఓటేశారు. నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌కు 1947 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు రోజుల్లో 606 మంది పోస్టల్ ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

బారులు తీరిన ఓటర్లు..

కొట్నూరు ఫెసిలిటేషన్ కేంద్రానికి మంగళవారం పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చారు. ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. హిందూపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ ఓటింగ్‌లో ఉద్యోగులకు తలెత్తిన సమస్యలను అక్కడే పరిష్కరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా డీఎస్పీ కంజాక్షన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించండి


సిద్దగిరిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి


టీడీ పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ సదాశివప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు


గుడిబండ: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సతీష్, పార్టీ శ్రేణులు

- అన్ని ప్రాంతాల్లోనూ జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మలను గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ నాయకురాలు మధుమతిరెడ్డి చౌళూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఆమె పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మధుమతిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తాడని, ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమం అందించే జగనన్నను మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ రాజు, లోకేషరెడ్డి, నాగరాజు, గంగాధర్, ప్రకాష్, సూరి, నరేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: తెలుగుదేశం పార్టీ అంటేనే అబద్ధాల ప్రచార పార్టీని వైఎస్సార్‌సీపీ ప్రచార కమిటీ ఇన్‌చార్జ్ వైజీ నందన, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, ఎంపీపీ కవిత, సర్పంచ్ పుట్టమ్మ విమర్శించారు. మంగళవారం వారు మహిళలతో కలిసి గౌడనహళ్లి పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మలను గెలిపించాలని కోరారు.

సిద్దగిరి, సీ కొడిగేపల్లిలో...

పార్టీలకు అతీతంగా అందరికీ మేలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షులు ఆనందరంగారెడ్డి కోరారు. మంగళవారం సిద్దగిరి, సీ కొడిగేపల్లి పంచాయతీల్లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

అమరాపురం: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మంగళవారం మండలంలోని హాలుకూరు, ఆలదపల్లి, బసవనపల్లి, హేమావతి, నిద్రగట్ట, మద్దనకుంట, వలస, తమ్మడేపల్లి, అమరాపురం పంచాయతీల్లో ప్రచారం ముమ్మరంగా సాగింది. అమరాపురంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, ఆలదపల్లిలో జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, హాలుకూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు, హేమావతి పంచాయతీలో ఎంపీపీ ఈరన్న, కుంచిటి వక్కలిగ డైరెక్టర్లు వీరక్యాతరాయ, గగన, సర్పంచులు బాగ్యమ్మ, మంజుల, గిరిజమ్మ, గోవిందరాయప్ప, ఎంపీటీసీలు ఇంటింటికీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

లేపాక్షి: మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న శాంతమ్మ, దీపికలను భారీ మెజారీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వత్తనారాయణ, మంజునాథ్, నిర్మల, నాగ్రేంద్రబాబు, ఎంపీటీసీ సభ్యులు అశ్వత్తప్ప, నాగజ్యోతి, భాగ్యమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండల పరిధిలోని చిలమత్తూరు, టేకులోడు, దేమకేతేపల్లి, వీరాపురం, కోడూరు, కొడికొండ, శెట్టిపల్లి, పలగలపల్లి, చాగలేరు, దిగువపల్లి తండా తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపికలకు ఎలా ఓటు వేయాలో డమ్మీ ఈవీఎమ్‌ల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మండల కన్వీనర్ రాజారెడ్డి, సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, సదాశివరెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు తిరుమలేష్, సంధ్య, లక్ష్మీపతిరెడ్డి, బందేపల్లి శంకర్ రెడ్డి, లక్ష్మీదేవమ్మ, మురళీమోహన్, చామంతి, నీలీబాయి, ఎంపీటీసీలు మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ, అంజలీదేవి, షాకీర్, హరి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప స్వగ్రామమైన పళారంలో సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓటర్లకు అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ రామిరెడ్డి, వార్డు మెంబర్ క్యాతప్ప, నాయకులు పుట్టబసప్ప, బసవలింగప్ప, మణి, ప్రదీప్, ఎంబీ నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజీ హళ్లి సర్పంచ్ సదాశివప్ప ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని బీజీ హళ్లి పంచాయతీ పరిధిలోని టీడీ పల్లి, జీజీ హట్టి, ఏ.వడ్రహట్టి తదితర గ్రామాలతో పాటు మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. నాయకులు నాగరాజు, ముదుపేగౌడు, శ్రీరామిరెడ్డి, ఈశ్వర, మహేష్, మంజునాథ్, గోవిందరాజు, కుమార్, రవికుమార్, హనుమంతరాయప్ప, చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండలంలోని అన్నీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.


చౌళూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మధుమతిరెడ్డి


తురుకువాండ్లపల్లిలో ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


అమరాపురం: ప్రచారంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క


కల్లూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


అగళి: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


చిలమత్తూరు: ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

కర్ణాటక మద్యం స్వాధీనం

హిందూపురం అర్బన్: కర్ణాటక నుంచి అక్రమంగా జిల్లాలోకి ద్విచక్ర వాహనంలో తీసుకొస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం లేపాక్షి దగ్గర నారాయణప్ప అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 3 బాక్సుల్లో ఉన్న 288 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అయితే టీడీపీకి చెందిన ఓ ముఖ్య నాయకుడి కారులో మద్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చిలమత్తూరు: మండలంలోని పోతులప్పపల్లి గ్రామ శివార్లలో మంగళవారం అదే గ్రామానికి చెందిన ఆదినారాయణప్ప అనే వ్యక్తి రెండు కేసుల కర్ణాటక మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గంగాధర్ తెలిపారు. అయితే నిందితుడు తప్పించుకొని పారిపోయాడని, కేసు నమోదు చేశామన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

అమరాపురం: మండలంలోని తమ్మడేపల్లి, అమరాపురం, హాలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాంతరాజు తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ హాజరవుతారన్నారు.

18వ వార్డులోనూ...

మడకశిర: పట్టణంలోని 18 వార్డులో బుధవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప తెలిపారు. కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఐకాన్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

హిందూపురం టౌన్: ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఐకాన్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఐకాన్ జూనియర్ కళాశాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులు లేవని, ముందస్తు ప్రచారాలు, ఫ్లెక్సీలు, బ్యానర్ల రూపంలో పట్టణంలో ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, తరుణ్, పవన్, మహేష్, భగత్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా


ఈఓపీఆర్డీ ఈశ్వరయ్యకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

చిలమత్తూరు: మండలంలో వలంటీర్లు రాజీనామాలు కొనసాగుతున్నాయి. చిలమత్తూరు-3, చాగలేరు, కోడూరు పరిధిలో 29 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఆయా పంచాయితీల గ్రామ సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శులకు తమ రాజీనామా పత్రాలను అందించారు.

అగళి: మండల పరిధిలోని అగళి, హెచ్‌డీ హళ్లి గ్రామ పంచాయతీలో 20 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. మళ్లీ వైఎస్సార్‌సీపీకి ప్రజలందరూ ఓటేసి గెలిపించేలా ప్రచారంలో పాల్గొంటామన్నారు.